కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 01, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# ఖమ్మంలోని 11 గోశాలలకు సత్తుపల్లి నుంచి 150 ట్రాక్టర్ల పశుగ్రాసం వితరణ

- అందజేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య
- గోశాలలో నిర్వహించిన గోపూజలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం అదనపు కలెక్టరు మధుసూదన్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య దంపతులు

**వనం నాగయ్య, మే 31-కెరటం న్యూస్:**

మూగ జీవాలకు పశుగ్రాసాన్ని వితరణ చేయడం గొప్ప అనుభూతిని కలిగిస్తుంది. భారతీయ సంస్కృతిలో గోమాతను దేవతగా భావిస్తారని, గో సేవ ఎంతో గొప్ప కార్యక్రమమని వాటికి సేవ చేసుకునే భాగ్యం పశుగ్రాస వితరణతో కలగడం గొప్ప అను భూతిని కలిగిస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఖమ్మంలోని 11 గోశాలలకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి 150 ట్రాక్టరు ట్రక్కుల పశుగ్రాసాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అందజేసారు. ఖమ్మంలోని టేకులపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి గోశాల వద్ద రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, అదనపు కలెక్టరు మధుసూదన్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య దంపతులు గోపూజ నిర్వహించి మిగతా 2లో..



## రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సంబురాలు

# అంబరాన్నంటాలి

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- జూన్ 2 నుంచి 21 రోజుల పాటు వేడుకలు
- దశాబ్ది వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై మంత్రి పువ్వాడ సమీక్ష



**ఖమ్మం, మే 31-కెరటం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సంబురాలు అంబరాన్ని తాకేలా నిర్వహించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ మున్సిపల్ సమావేశ మిగతా 2లో..

## జిల్లా ప్రజల ఆత్మీయుడు

# తాతా మధుసూదన్

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఘనంగా ఎమ్మెల్సీ తాతా మధు బర్త్ డే
- పలుచోట్ల అన్నదానం, కేక్ కటింగ్..

**ఖమ్మం బ్యూరో, మే 31-కెరటం న్యూస్:**

జిల్లా ప్రజల ఆత్మీయుడిగా ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మిగతా 2లో..



# ఎమ్మెల్సీ తాతా మధుకు సీఎం కేసీఆర్ ఆశీస్సులు

3వ పేజీలో..



- పుట్టిన రోజు సందర్భంగా సీఎంను కలిసిన తాతా మధుసూదన్..

# ఖమ్మంలోని 11 గోశాలలకు సత్తుపల్లి నుంచి 150 ట్రాక్టర్ల పశుగ్రాసం వితరణ






(మొదటి పేజీ తరువాయి..)



పశుగ్రాసాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ నోరు ఉండి మాట్లాడగలిగే ప్రతి జీవికి ఏదో రకంగా సహాయం అందుతున్న తరుణంలో నోరులేని మూగజీవాలకు సహాయం అందించాలనే సంకల్పంతో సత్తుపల్లి నియోజకవర్గ రైతులు సహకారంతో ఐదు ఏళ్ల నుండి గోశాలలకు పశుగ్రాసాన్ని వితరణ చేస్తున్నామని అన్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా 120 కిలోమీటర్ల నుండి ఖమ్మంకు 150 ట్రాక్టర్ల ట్రక్కుల పశుగ్రాసాన్ని ఆనందించేందుకు రైతులు పిలుపు మేరకు స్వచ్ఛందంగా సహకరించారన్నారు. రైతుల జీవితంతో ముడిపడి ఉన్న గోసంపదని రక్షించాలి, గోవును పూజించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గోదావరి వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అన్ని విధాల సహాయం అందిస్తే, నోరులేని మూగజీవాలకు పశుగ్రాసం కొరత ఏర్పడడంతో, గోవులకు సహాయం అందించాలని ఆ రోజుల్లో పిలుపునిస్తే వందల సంఖ్యలో పశుగ్రాసం దొరకని సమయంలో కూడా రైతులు పెద్ద సంఖ్యలో భద్రాచలం గోశాలలకు పశుగ్రాసాన్ని అందించామన్నారు. కరోనా వంటి కష్టకాలంలో కూడా గోశాలకు పశుగ్రాసాన్ని అందించి చేయూతని ఇచ్చామన్నారు.

---

## జిల్లా ప్రజల ఆత్మీయుడు
# తాతా మధుసూదన్

(మొదటి పేజీ తరువాయి..)

తాతా మధుసూదన్ అందరి మన్ననలూ అందుకుంటూ జిల్లా అభివృద్ధి కి తన శక్తి వంచన లేకుండా విశేషంగా కృషి చేస్తు న్నారని పలువురు ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మె ల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా యువజన సంఘంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించా రు. ప్రధానంగా స్థానిక ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల లోని మాతా శిశు కేంద్రం వద్ద 300 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంమైనది. ఈ సందర్భంగా యువజ న జిల్లా అధ్యక్షుడు కృష్ణ చైతన్య, తదితరులు మాట్లాడుతూ ఒక సాధారణమైన కుటుంబంలో జన్మించి ఉన్నతమైన విద్యను అభ్యసించి అంచలం చలుగా ఉన్నతమైన స్థానానికి ఎదిగి, ఎంతోమంది నిరుపేదల విద్యార్థులకు చేయూతనిస్తూ పేదలకు సాయం అందించే తాత మధుసూదన్ అనది కాలంలోనే ఎమ్మెల్సీగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా జిల్లా ప్రజలకు ఆత్మీయుడిగా చేరువయ్యారని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు ఘనవిజయం సాధించే విధంగా వారికి భగవంతుడు శక్తి ప్రసాదించాలని ప్రార్థించినట్లు వారు తెలియజేశారు. యువజన అధ్యక్షుడు కృష్ణ చైతన్య గారి వెంట ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, అశ్విని, లింగాల రవికుమార్, తాతా మధుసూదన్ పిఏ. సుమంత్, సోషల్ మీడియా వారియర్ సద్దాం షేక్, అభయం స్వచ్ఛంద సంస్థ మాధవి రెడ్డి శ్రీదేవి, యువజన విజేత, రవి తదితరులు పాల్గొన్నారు.



---

## రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సంబురాలు
# అంబరాన్నంటాలి

(మొదటి పేజీ తరువాయి..)

మందిరంలో జూన్ 2 నుండి 21 రోజుల పాటు నగరంలో దశాబ్ది వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ వీపీ. గౌతమ్ కలసి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను 21 రోజుల పాటు నిర్వహించే విధంగా రోజువారీ కార్యక్రమాలను రూపొందిం చిందన్నారు. ఈ సందర్భంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదిఏళ్లుగా సాధించిన విజయాల ను ఇంటింటికీ తీసుకువెళ్లేలా రూపొందించిన ప్రణాళికను ఆయన నివేదించారు. తెలంగాణా రాష్ట్రము ఆవిర్భవించి తొమ్మిది ఏళ్ళు పూర్తి చేసుకుని పదో ఏట అడుగిడుగుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వము జూన్ 2 నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమేనని ఈ క్రమంలోనే దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లను ఆయా డివిజన్ల కార్పొరేటర్‌లు అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. జూన్ 2వ తేదీన నుండి జరుగనున్న ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని సూచించారు. ఇలాంటి అవకాశం మనకు దక్కడం గర్వకారణమన్నారు. మనకు వచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో తొమ్మిదేళ్లుగా జరిగిన ప్రగతి కొండంత అని కానీ మనం చెప్పుకునేది గోరంత అని ఆయన చెప్పారు. మీ డివిజన్ ల పరిధిలో జరిగే ప్రతి కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా హాజరుకావాలని, ప్రతి కార్యక్రమంలో శాఖహార, మాంసాహార భోజనాలు తప్పక ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో జరిగిన అనేక అభివృద్ధి పనుల నాడు – నేడు పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలు ఖమ్మం మున్సిపల్ పరిధిలో ఘనంగా జరుపుకోవాలని కార్పొరేటర్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి విజయవంతం చేయాలనీ కోరారు. మున్సిపల్ పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేవిధంగా డాకుమెంటరీ చేయాలనీ అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌కు...
# సీఎం కేసీఆర్ ఆశీస్సులు





## పుట్టిన రోజు సందర్భంగా సీఎంను కలిసిన తాతా మధుసూదన్

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

ముఖ్యమంత్రి కేసీఆర్ ని తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఈ సందర్భంగా సీఎం ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఆయన తనయుడు భార్గవ్ ఇద్దరూ బుధవారం సీఎం కేసీఆర్ నుప్రత్యేకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ని ప్రగతి భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంట వారి కుమారుడు ఇటీవల న్యూయార్క్ లో గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్న తాతా భార్గవ్ ముఖ్యమంత్రి కేసీఆర్ ని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తాతా మధుసూదన్ గారి కుమారుడు తాత భార్గవ్ ని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రీన్ఇండియా చాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్సీ తాతా మధు

### తన పుట్టిన రోజున ప్రత్యేక కార్యక్రమం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఎంపీ సంతోష్ కుమార్ పిలుపుమేరకు తన పుట్టినరోజు సందర్భంగా హిమయత్ నగర్ లోని ఎమ్మెల్యే క్వాటర్స్ లో మొక్క నాటిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా చాలెంజ్ ద్వారా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.మన దేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్నవారు కూడా ఈ యజ్ఞం లో ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటి విజయవంతం చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ చేపట్టిన హరితహారం వల్ల దేశంలో ఎక్కడాలేని విదంగా రాష్ట్రంలో గ్రీనరి పెరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి గ్రీన్ ఇండియా చాలెంజ్ ని మరింత విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు జన్మదిన వేడుకలు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ శ్రీ తాత మధు గారి జన్మదిన పురస్కరించుకొని ఈరోజు ఇల్లెందు పట్టణ ఎమ్మెల్యే వారి క్యాంపు కార్యాలయం నందు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్సీ శ్రీ తాతా మధు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.. ఎమ్మెల్యే బానోత్ హరి ప్రియ హరి సింగ్ నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ తాతా మధుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ , ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు , వైస్ చైర్మన్ జానీ పాషా, జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు టీబీజీకేఎస్ ఇల్లందు ఉపాధ్యక్షులు రంగనాథ్ , బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల మద్ది రవి, ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు పివి కృష్ణారావు, టీ ఎంఆర్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల్ శ్యామ్, 1 వార్డు కౌన్సిలర్ వరా రవి, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి మరియు సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్ ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి మరియు సోషల్ మీడియా ఇన్చార్జి సాతల హరికృష్ణ, ప్రచార కార్యదర్శి లు రాచపల్లి శ్రీనివాస్, రాఘవరపు రాకేష్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షురాలు గంద్రతి చంద్రమతి, బొప్పి భాగ్యలక్ష్మి,ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, పాలడు రాజశేఖర్ నెమలి నిఖిల్, ఈర్ల శ్రీకాంత్, పాల్గొన్నారు.



## ఖమ్మం వేదికగా అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు

### రెండో రోజు క్రికెట్ పోటీలను ప్రారంభించిన తెలంగాణ విమెన్స్ టీ20 క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డా.కూరపాటి

ఖమ్మం స్పోర్ట్స్, కెరటం న్యూస్

ఖమ్మం వేదికగా అంతర్జాతీయ స్థాయిలో మహిళా క్రికెట్ పోటీల నిర్వహణ లో ముందు వరుసలో ఉన్నామని తెలంగాణ విమెన్స్ టీ20 క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ డా.ప్రదీప్ కుమార్ అన్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరుగుతున్న జాతీయస్థాయి ఉమెన్ 20 20 క్రికెట్ మ్యాచ్ రెండో రోజు తమిళనాడు గుజరాత్ మధ్య జరిగింది టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన తమిళనాడు జట్టు 18.2 ఓవర్లలో 102 పరుగులు సాధించింది గుజరాత్ కెప్టెన్ భవ్య 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు సాధించింది. 102 విజయ లక్ష్యం తో బ్యాటింగ్ ప్రారంభించిన గుజరాత్ 12 ఓవర్స్ లో 102/1 సాధించిందిగుజరాత్ కృషి టక్కర్ 30 పరుగులు ఇటేష పటేల్ 38 పరుగులు సాధించారు. అంతకుముందు జరిగిన కార్యక్రమంలో మహిళ 20 - 20 నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ నిర్వహిస్తున్న మహిళ టీ 20 క్రికెట్ లో క్రికెటర్లకు అన్ని రకాలైన ఏర్పాటు చేశామని ఎటువంటి లోటుపాట్లున్నా వారి దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని సరి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూటీసి డైరెక్టర్ ఆర్యన్ సందీప్ మహిళా క్రికెట్ నిర్వహణ కార్యదర్శి మహమ్మద్ మతిన్ తదితరులు పాల్గొన్నారు

రైతు బంధు జిల్లా కమిటీకి మందడపు తిరుమలరావు రాజీనామ

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మలకు రాజీనామ అందజేత

### రైతుల పట్ల సీఎం కేసీఆర్ అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా రాజీనామ చేస్తున్నట్లు ప్రకటన

### పొంగులేటి శీనన్న బాటలో కొనసాగుతానని వెల్లడి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతుబంధు జిల్లా కమిటీ సభ్యత్వానికి రాజీనామ చేసినట్లు మందడపు తిరుమలరావు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ నిర్మలకు తన రాజీనామ పత్రాన్ని బుధవారం అందజేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. రైతు రుణమాఫీ, కౌలు రైతులకు ఆసరా కల్పించకపోవడం, సాగునీటి సరఫరాలో విఫలం, వ్యవసాయ యంత్ర పరికరాలపై సబ్సిడి అందించడంలో నిర్లక్ష్యం, అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంలోనూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ఈ నేపథ్యంలో రైతులకు సరైన న్యాయం చేయలేని ప్రభుత్వం ఇచ్చిన ఈ పదవిలో కొనసాగడం ఇష్టం లేక రాజీనామ చేసినట్లు వివరించారు. సబ్బండ వర్గాల ఆశయాల సాధన కోసం కృషి చేస్తున్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి బాటలో కొన సాగేందుకు నిర్ణయించుకున్నట్లు ఈ సందర్భంగా తిరుమలరావు తెలిపారు.

# చొప్పకట్లపాలెం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎం.పి వద్దిరాజు రవిచంద్ర

### పూర్ణకుంభంతో వేదపండితులు నడుమ శివాలయంలోకి ఘనంగా ఆహ్వానం

### శివాలయ పునర్నిర్మాణానికి భారీగా విరాళాలు ఇచ్చిన గాయత్రి రవి

బోనకల్, కెరటం న్యూస్



మండలపరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో నూతనంగా పునర్నిర్మాణం చేసిన శ్రీ మలినాథ మహా నాగ శివాలయాన్ని బుధవారం గాయత్రి గ్రానైట్స్ గ్రూప్ అధినేత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సందర్శించారు. పూర్ణకుంభంతో వేదపండితులు సన్నాయిమేళం తో ఆలయంలోకి ఆహ్వానించి, శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా ఆలయ పునర్నిర్మాణానికి భారీ విరాళం ఇచ్చిన దాతను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గాయత్రి రవి మాట్లాడుతూ....ఆలయ పునర్ నిర్మాణంలో తన వంతు సహాయం చేయడం నా అదృష్టం అన్నారు. ఎన్నో పుణ్యాలు చేసుకుంటేనే ఇటువంటి అవకాశం దక్కుతుంది అన్నారు. తమ వంతుగా సహాయం చేసే గుణం ప్రతి ఒక్కరిలో అలవర్చుకోవాలన్నారు. గతంలోనే గాయత్రి రవి ఆలయ పునర్నిర్మాణానికి సుమారుగా 1200 సిమెంట్ కట్టలు విరాళంగా అందించారు. మరల ఆలయ సందర్శనలో భాగంగా గ్రామానికి విచ్చేసిన రవిచంద్ర మరో 3 లక్షలు ఆలయ మండపంలో గ్రానైట్ రాయి ఏర్పాటుకు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని బుధవారం 3 లక్షల రూపాయలు శివాలయ కమిటీకి అందజేశారు. చొప్ప కట్ల పాలెం గ్రామం తో ఎటువంటి సంబంధం లేకపోయినా ఇంత భారీగా విరాళం ఇచ్చిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ను గ్రామస్తులు పొగడ్తలతో ముంచెత్తారు. ఎంపీ రవిచంద్ర గుడికి సహాయం చేసేందుకు కు ప్రోత్సహించిన బోయిన శేఖర్ బాబు కృతజ్ఞతలు మరువలేమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రం శెట్టి సుబ్బారావు, ఉపసర్పంచ్ బోయినపల్లి వెంకటేశ్వర్లు, బోయిన శేఖర్ బాబు, బొగ్గవరపు సోమయ్య, తాళ్ళూరి రామారావు, బొగ్గవరపు రామచంద్రయ్య, మెట్టల లక్షాద్రి, షేక్ మస్తాన్, మేక వేలాద్రి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సంపసాల రామారావు, బాలు బోసు, శీలం వెంకటేశ్వర్లు, సాతెల్లి ఈశ్వర చారి, లింగాచారి, మండెపూడి మోహన్ రావు, దారెల్లి రాకేష్, బోయినపల్లి కొండలరావు, పోల బోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వైరాలో ఘనంగా ఎమ్మెల్సీ తాతా మధు పుట్టిన రోజు వేడుకలు

వైరా, కెరటం న్యూస్



యంగ్ అండ్ డైనమిక్ లీడర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ జన్మదిన వేడుకలు వైరా ఎమ్మెల్యే రాములు నాయక్ ఆదేశానుసారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ స్థాయిలో బి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు సందర్భంగా వైరా మున్సిపల్ కౌన్సిలర్లు కర్నాటి నందిని ,మరికంటి డేడి కుమారి మరియు వైరా పట్టణ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బానోత్ సక్కుబాయి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, పార్టీ నాయకులు కట్ట కృష్ణ అర్జునరావు మరికంటి శివ, ఎదునూరు శీను కర్నాటి హనుమంతరావు, గారు కౌన్సిలర్స్ ఇమ్మడి రామారావు, డా. డి కోటయ్య, దారెల్లి పవిత్ర, డా.కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్ ఏనుగంటి కృష్ణ , షేక్ బీభ తాటిపల్లి సుధీర్ కోటేశ్వరరావు వైరా మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముష్టికుంట్లలో సీసీ రోడ్డు మంజూరు చేసిన ఎంపీ రవిచంద్ర



బోనకల్, కెరటం న్యూస్



ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట్లలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సీసీ రోడ్డు మంజూరు చేశారు. మండలంలోని చొప్పకట్లపాలెంలోని శివాలయాన్ని సందర్శించేందుకు వెడుతున్న ఎంపీ రవిచంద్ర మార్గమధ్యంలో ముష్టికుంట్లలోని తన గన్ మెన్ అప్పిరెడ్డి స్వగృహంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా ఆయన అప్పిరెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,గ్రామ పెద్దలతో కొద్దిసేపు ముచ్చటించారు. అప్పిరెడ్డి ఇంటి సమీపాన వర్షాకాలంలో నీళ్లు నిలిచి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీ వద్దిరాజు దృష్టికి తేవడంతో,ఆయన సానుకూలంగా స్పందించి సీసీ రోడ్డు మంజూరు చేశారు. దీంతో,గ్రామ పెద్దలంతా హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ రవిచంద్రకు తమ కృతజ్ఞతలు తెలిపారు.

## స్వరాష్ట్రం సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



### ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడమే ఏకైక ఎజెండ

### ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన పార్టీ కి ఒ అవకాశం ఇవ్వండి

### నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

స్వరాష్ట్రం సంక్షేమంతో వర్ధిల్లాలి అంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. బుధవారం హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం మండలంలో జింకల తండా చింతగుర్తి గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఉద్యమ లక్ష్యాలను నెరవేర్చకుండా దశాబ్ది ఉత్సవాల పేరిట హంగామా సృష్టించడం సిగ్గుమాలిన చర్య అని దూషించారు. రాష్ట్రంలో ఏ వర్గం వారిని ఆదుకున్నారో టిఆర్ఎస్ శ్రేణులు చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుల దళిత బంధు ఓ దగా బందు అని దళిత బంధు పేరుతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎత్తేసారని దళితులకు మూడు ఎకరాలు ఇస్తానన్న భూమి ఇవ్వకుండా మోసం చేశారని గుర్తు చేశారు. ఉద్యమకారులను, అమర వీరుల కుటుంబాలను అవమానపరిచి భూ కబ్జాదారులకు రియాల్టర్లకు మంత్రి పదవులు కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో కొన్ని తరాలకు తీరని అక్రమాలు చేశారని ఆరోపించారు. కర్ణాటక గెలుపు జీర్ణించుకోలేక దాన్ని మభ్య పెట్టడానికే 2000 రూపాయల నోటు రద్దు అంశం తెరపైకి తెచ్చారని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ దేశంలో మోడీ అసలు రంగు బయట పడుతోందని వారు ఇంటికి పోయే రోజులు దగ్గరలోనే పడ్డాయని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరు పునరాలోచించాలని తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం ఇచ్చి సోనియమ్మ కలలు కన్నా తెలంగాణ సాధన కు కృషి చేయాలని అన్నారు. రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ గారు, సత్యం బాబు , మారం కరుణాకర్ రెడ్డి గారు, కొంటేముక్కుల నాగేశ్వరరావు గారు ఏలూరి రవికుమార్ గారు, వసీం, యశ్వంత్, నాని, జింకలతండ గ్రామ నాయకులు దారావత్ సక్రు, లక్పతి, రామారావు, వెంకన్న, చింతగుర్తి గ్రామ నాయకులు ఆలస్యం సూరయ్య, భూక్యా వెంకన్న, ఆలస్యం లక్ష్మయ్య, కోటయ్య, రవి, సురేష్, రామకృష్ణ, తది తరులు పాల్గొన్నారు.



## చిన్నారులను ఆశీర్వదించిన బాణోత్ మదన్ లాల్

వనం నాగయ్య, కెరటం న్యూస్

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో కిషన్ ప్రసాద్ కృష్ణవేణి దంపతులు కుమార్తెలు శాంతిప్రి య శ్రీ వర్షిణి ల ఓణీల కార్యక్రమంలో పాల్గొన్న వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ చిన్నారులను ఆశీర్వ దించారు ఈ సందర్భంగా 11వ కౌన్సిలర్ దారేల్లి పవిత్ర కుమారి మీరా దంపతులు అంబేద్కర్ చిత్రపటాన్ని మదన్ లాల్ చేతుల మీదుగా చిన్నారులకు అందిం చారు. ఆశీర్వదించిన వారిలో దోంతే బోయన వెంకటేశ్వర్లు, గొల్లపూడి హరి నాథ్ బాబు, కొల్లి నాగేశ్వరరావు, మాది నేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వ రరా వు, కిలారి కిరణ్ కుమార్,చల్లా నరసిం హారావు నల్లమోతు లక్ష్మీనారాయణ, సాధం సాయి తదితరులు ఉన్నారు.

# మూగజీవాలకు పశుగ్రాసాన్ని అందించడం పుణ్యకార్యం

**ఆవులను మన దేశం పవిత్రంగా చూస్తుంది,పూజిస్తుంది:ఎంపీ రవిచంద్ర**

**ఖమ్మం టేకులపల్లిలోని సుప్రసన్న గోశాలకు 150ట్రాక్టర్లతో పశుగ్రాసాన్ని తరలించిన ఎమ్మెల్యే వెంకటవీరయ్య**

**ఎమ్మెల్యే వెంకటవీరయ్య వెంట రాగా మండుటెండలో ట్రాక్టర్ నడిపిన ఎంపీ రవిచంద్ర**

**టేకులపల్లి వెంకటేశ్వర స్వామీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే వెంకటవీరయ్య-మహాలక్ష్మీ దంపతులు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మన దేశంలో ఆవులను పవిత్రంగా చూడడమే కాక పూజిస్తామని, శుభకార్యాల సందర్భంగా వాటికి ప్రత్యేక స్థానం ఉంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఆయన ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి ఖమ్మం నగరం ఖానాపురం టేకులపల్లిలో నెలకొన్న సుప్రసన్న శ్రీవెంకటేశ్వర గోశాలకు పశుగ్రాసాన్ని అందజేశారు. ఎమ్మెల్యే సండ్ర తన సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి సేకరించిన పశుగ్రాసాన్ని (వరి గడ్డి)150ట్రాక్టర్స్ ద్వారా ఈ గోశాలకు తరలించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్యే వెంకటవీరయ్య వెంట రాగా మండుటెండలో మెయిన్ రోడ్ నుంచి గోశాల



వరకు 2కిలోమీటర్లు ట్రాక్టర్ ను నడిపించారు.ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, అన్నదానం మాదిరిగానే మూగజీవాలకు పశు గ్రాసాన్ని అందించడమనేది కూడా ఒక పుణ్య కార్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన సండ్రతో కలిసి గోశాల చెంతనే ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామీ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీ వద్దిరాజు తమ కుటుంబ గోత్రనామంతో ప్రత్యేక పూజలు చేసి, వేదపండితులు, గోశాల నిర్వాహకులు ఆరుట్ల శ్రీనివాసాచార్యులు ఆశీర్వచనాలు పలికి అందించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే వెంకటవీరయ్యతో కలిసి ఎంపీ రవిచంద్ర



గోశాల అంతటా తిరిగి ఆవులకు అరటి పండ్లు తినిపించారు. ఈ గోశాలతో పాటుగా ఖమ్మంలోని ఇతర గోశాలలకు కూడా ఎమ్మెల్యే సండ్ర ఐదేళ్లుగా పశుగ్రాసాన్ని అందిస్తుండడాన్ని ఎంపీ వద్దిరాజుతో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్.మధుసూదన్, డీసీఎంఎస్ ఛైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఉమా మహేశ్వరరావులు అభినందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వెంకటవీరయ్య ధర్మపత్ని మహాలక్ష్మీ తదితర ప్రముఖులు హాజరయ్యారు.



# పెద్ద సైదారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**ప్రజల సమస్యల కోసం పోరాడిన వ్యక్తి సైదారెడ్డి**

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా**

**చింతకాని, కెరటం న్యూస్**



ప్రజా సమస్యలే అజెండాగా పనిచేసిన కురుగుంట్ల పెద్ద సైదారెడ్డి మృతి సిపిఐ(ఎం) పార్టీకి తీరని లోటని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు పేర్కొన్నారు .రామకృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు కురుగుంట్ల పెద్ద సైదారెడ్డి సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం సిపిఐ(ఎం) పార్టీ బృందం రామకృష్ణాపురంలోని సైదారెడ్డి నివాసానికి వెళ్ళి ఆయన మృతదేహంపై పార్టీ కండువా కప్పి నివాళులర్పించారు .ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలే తన ఎజెండాగా సైదారెడ్డి పనిచేసేవాడని ,సర్పంచ్ గా తన పదవీకాలం గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేసి రామకృష్ణాపురం గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారన్నారు.



సైదారెడ్డి ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సైదారెడ్డి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. నివాళులు అర్పించినవారిలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ,రాష్ట్ర నాయకులు మన్నేపల్లి సుబ్బారావు, మధిర నియోజకవర్గ ఇంచార్జ్ పాలడుగు భాస్కర్,మండల కార్యదర్శి మడిపల్లి గోపాల్ రావు, నాయకులు బండారు రమేష్,మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకి రాములు ,దేశబోయిన ఉపేందర్,వాకా సీతారామిరెడ్డి ఉన్నారు.

**సైదారెడ్డి మృతికి పలువురి నివాళులు**

రామకృష్ణాపురం గ్రామ మాజీ సర్పంచ్, సిపిఎం సీనియర్ నాయకులు కురుగుంట్ల పెద్ద సైదారెడ్డి మృతదేహాన్ని జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య కన్నేబోయిన కుటుంబరావు,కురుగుంట్ల రవీందర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, కొండపర్తి గోవిందరావు, ఏపూరి రవీంద్ర బాబు, జిల్లా సమితి సభ్యులు పగిడపల్లి యేసు,మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్,మాజీ ఎంపీపీ కన్నీబోయిన విజయమ్మ తదితరులు సైదారెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## తాడిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి

**పలు పార్టీలు ప్రజా సంఘాల నివాళి**

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**



తాడిచెట్టు పై నుండి కింద పడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన బుధవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో జరిగింది. వివరాల ప్రకారం నేలకొండపల్లి గ్రామానికి చెందిన హరి వీరస్వామి(58) మంగళవారం సాయంత్రం రోజు మాదిరిగా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వీరస్వామిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు, గీత కార్మిక సంఘం, ఇతర ప్రజా సంఘాల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**ఎంపీపీ వజ్జా రమ్య**

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ వజ్జా రమ్య పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వ సభ సమావేశం ఎంపీపీ రమ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రం అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి అగ్ర భాగాన నిలిచిందన్నారు. రైతులు, కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు అన్ని రంగాల ప్రజానీకం బిఆర్ఎస్ పాలన పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. దశాబ్ది కాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు మరొకసారి గుర్తు చేసేలా విస్తృత ప్రచారం నిర్వహించడమే దశాబ్ది ఉత్సవాల ప్రధాన ఉద్దేశం అన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. జూన్ 2 నుండి 22 వరకు జరగనున్న ఉత్సవాలలో ప్రజలందరిని భాగస్వాములను చేసేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ విభాగాలకు చెందిన అధికారులు గడిచిన మూడు నెలల కాలంలో జరిగిన అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన మండల జనరల్ బాడీ సమావేశాలకు సంబంధిత అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం గమనార్హం. హాజరైన అధికారులు తమ నివేదికలను మొక్కుబడిగా చదివి వినిపించి ముగించారు. ప్రజా సమస్యలపై తమ వాని వినిపించే ప్రజా ప్రతినిధులు సైతం మౌనంగా ఉండటం పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సర్పంచులు గత ఐదేళ్ల కాలంలో తాము చేసిన అభివృద్ధి పనులకు గాను బిల్లులను ప్రభుత్వం మంజూరు చేయకపోవడంతో సమావేశానికి పూర్తిస్థాయిలో ప్రజా ప్రతినిధులు హాజరు కానట్లు తెలుస్తుంది. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాసిల్దార్ ధారా ప్రసాద్, ఎంపీడీవో కే జమలారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.